**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేది.13-12-2021.**

## <u>పోలీస్ కమీషనర్ కార్యాలయంలో 'స్పందన' కార్యక్రమంలో "62" ఫిర్యాదులను స్వయంగా బాధితుల నుండి స్వీకరించిన పోలీస్ కమీషనర్</u>

**.....శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్. గారు .....**

సమాజంలో సామాన్య ప్రజలు, వివిధ రకాల కారణాలతో వచ్చే బాధితుల సమస్యలు నేరుగా తెలుసుకోవడం ద్వారా వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన ప్రజా సమస్యల సత్వర పరిష్కార వేదిక 'స్పందన' కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి 12.30 గంటల వరకు విజయవాడ పోలీస్ కమీషనర్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుంది. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించడం ద్వారా మేమున్నామని ప్రజలకు భద్రత మరియు భరోసాను పోలీస్ శాఖ కల్పించడం, ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. ఒక వేళ పరిష్కారానికి ఆస్కారం లేని ఫిర్యాదులు వస్తే అందుకు గల కారణాలను సంబంధిత ఫిర్యాదుదారులకు తెలియజేయడం జరుగుతుంది.

ఈ సందర్భంగా ది.13.12.2021వ తేదీన పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారు స్వయంగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి బాధితుల నుండి వివిధ సమస్యలు, వినతులు, విజ్ఞప్తులకు సంబంధించి నేరుగా బాధితులతో మాట్లాడటంతో పాటు, వారికి సత్వర పరిష్కారానికి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా పోలీస్ కమీషనర్ గారు సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ. లతో నేరుగా అప్పటికప్పుడే ఫిర్యాదు గురించి వివరించి సత్వరమే చర్యలు తీసుకోవాలని పోలీస్ కమీషనర్ గారు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

ఈ రోజు అందిన ఫిర్యాదుల్లో భార్యాభర్తలు మరియు కుటుంబ కలహాలకు సంబంధించినవి **14** ఫిర్యాదులు, నగదు లావాదేవీలకు సంబంధించినవి **9** ఫిర్యాదులు, సివిల్ వివాదాలకు సంబంధించినవి **7** ఫిర్యాదులు, వివిధ మోసాలకు సంబంధించినవి **8** ఫిర్యాదులు, అద్దె వివాదాలకు సంబంధించినవి **4** ఫిర్యాదులు, నమోదు చేసిన కేసును త్వరితగతిన దర్యాప్తు గురించి **1** ఫిర్యాదు మరియు ఇతర వేరువేరు సమస్యలు, సంఘటనలకు సంబంధించినవి **19** ఫిర్యాదులు **<u>మొత్తం</u>- 62** ఫిర్యాదులను స్వయంగా స్వీకరించడం జరిగింది.

కరోనా వైరస్ వ్యాప్తి దృష్ట్యా స్పందన కార్యక్రమానికి వచ్చే బాధితులు, ఫిర్యాదుదారులు ప్రతి ఒక్కరూ విధిగా మాస్కులు ధరించాలి, సామాజిక దూరం పాటించాలి, అలాగే శానిటైజర్‌తో చేతులను శుభ్రం చేసుకోవడం తదితర కోవిడ్ నిబంధనలను తప్పకుండా పాటించాలని తెలియజేస్తున్నాము. ఒక చోట సమావేశమై తోటి ఫిర్యాదుదారులు లేదా తెలిసిన వ్యక్తులతో సమస్యలు చెప్పుకోవడం, అనవసర చర్చలు జరపడం వంటి ఇతరేతర కార్యక్రమాలు చేయకూడదని తెలియజేస్తున్నాము.

కావున పోలీస్ శాఖ చేపట్టిన ఈ స్పందన కార్యక్రమంలో కోవిడ్ నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తూ ప్రజలు పాల్గొనాలని. కరోనా కారణంగా బయట జరుగుతున్న పరిస్థితులను విజ్ఞతతో ఆలోచించాలని, నిబద్ధతతో స్వీయ రక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

ఈ స్పందన కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి మేరీ ప్రశాంతి గారు, దిశ ఏ.సి.పి. శ్రీ వి.వి.నాయుడు గారు మరియు ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

-- xx --